ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

**తేదీ:** 27.05.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్ సభ ఏడవది, చివరిదశ ఎన్నికలకు తమ తమ పార్టీ అభ్యర్థుల తరుపున వివిధ రాజకీయ పార్టీల నాయకులు - ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు.

2. దేశీయ ప్రతిభను ప్రోత్సహించడం ,ఉపాధిని కల్పించడం- ఆత్మనిర్భర్ భారత్ విజన్ లక్ష్యమని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నేత - నరేంద్ర మోదీ అన్నారు.

3. నరేంద్రమోది ప్రభుత్వం గత పదేళ్లలో కేంద్ర బడ్జెట్ రూపురేఖలు మార్చివేసిందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు.

4. ఈ సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు రుతుపవనాల సీజన్‌లో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది

బీహర్

బీహార్‌లో, ఎన్‌డిఎ, ఇండి కూటమికి చెందిన పలువురు సీనియర్ నాయకులు స్టార్ క్యాంపెయినర్లు ఎనిమిది నియోజకవర్గాల్లో ఏడవది, చివరి దశ లోక్‌సభ ఎన్నికలకు తమ అభ్యర్థుల తరుపున ఈరోజు ప్రచారం చేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పాట్నా సాహిబ్, పాటలీపుత్ర, అర్రా లోక్‌సభ నియోజకవర్గాల్లో మూడు ఎన్నికల ర్యాలీలు

నిర్వహించారు.  పాటలీపుత్ర నియోజకవర్గంలోని పాలిగంజ్‌లో జరిగిన బహిరంగ సభలో రాహుల్ ప్రసంగిస్తూ ఇండి కూటమి -మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబాల మహిళలకు సాధికారత కల్పిస్తుందని, ప్రతి మహిళా  కుటుంబ పెద్దలకు నెలవారీ 8,000 రూపాయల కంటే ఎక్కువ సహాయం అందిస్తుందని అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ ప్రసాద్ యాదవ్ కూడా వివిధ పార్లమెంట్ నియోజకవర్గాల్లోని జెహనాబాద్, పాలిగంజ్ జగదీష్‌పూర్, బిష్తోలో ర్యాలీలు నిర్వహించారు.  మరోవైపు, నలంద పార్లమెంటరీ నియోజకవర్గంలోని హిల్సాలో జెడి(యు) అధ్యక్షుడు,  ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రోడ్ షో నిర్వహించారు.  హిల్సాలో జరిగిన బహిరంగ సభలో ఆయన - ప్రసంగిస్తూ - వచ్చే ఏడాది నాటికి 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారు.  బీజేపీ సీనియర్ నేత రాజ్‌నాథ్ సింగ్ - ఇండి  కూటమి - దేశాన్ని రిజర్వేషన్లపై తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.   ఈరోజు జార్ఖండ్‌లోని రాజ్‌మహల్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థి తల మరాండికి తరుపున ఒక బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.  ఇప్పటి వరకు కొనసాగుతున్న రిజర్వేషన్ల ప్రక్రియే కొనసాగుతుందని సింగ్ పునరుద్ఘాటించారు.

ఎన్.ఎస్.డి

PM INTERVIEW

దేశీయ ప్రతిభను ప్రోత్సహించడం ,ఉపాధిని కల్పించడం ఆత్మ  నిర్భర్ భారత్ విజన్ లక్ష్యమని ప్రధానమంత్రి, బిజెపి సీనియర్ నేత - నరేంద్ర మోదీ అన్నారు. ఒక వార్తా సంస్థకి కి ఇచ్చిన ఇంటర్వ్యూలో  ప్రధానమంత్రి -ప్రత్యక్ష ప్రయోజన బదిలీ ద్వారా దాదాపు 38 లక్షల కోట్ల రూపాయలను ప్రజలకు బదిలీ చేసామని అన్నారు.  రాష్ట్ర యంత్రాంగాల దర్యాప్తులపై ప్రముఖంగా ప్రస్తావిస్తూ - తమ ప్రభుత్వం లక్ష్యం  అనుమానాల ఆధారంగా ముందుకు వెళ్లడం

కాదని, సాక్ష్యాల ఆధారంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. తమ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో దేశానికే మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

ఎన్.ఎస్.డి

న్యూ లా

150 ఏళ్ల బ్రిటీష్ కాలం నాటి చట్టాలను 2023 భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు సమగ్రంగా మార్చేస్తాయని నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ శ్రీ కృష్ణ దేవ రావ్ అన్నారు. జులై 1 నుంచి అమల్లోకి వస్తున్న ఈ కొత్త నేర చట్టాలు ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. ఫోరెన్సిక్ పరిజ్ఞానానికి, జీరో FIR కు ప్రాధాన్యత పెంచుతూ నేర చట్టాలలో మార్పులను తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. కేంద్ర సమాచార ప్రసార శాఖకు చెందిన - పత్రికా సమాచార కార్యలయం- మూడు కొత్త నేర చట్టాలపై హైదరాబాద్ లో వార్తాలాప్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా, సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇనస్టిట్యూట్ - CDTI డైరెక్టర్ N రాజశేఖరన్ మాట్లాడుతూ, సంస్థాగత నేరాలను కొత్త చట్టాల పరిధిలోకి తీసుకురావటం వల్ల పలు నేరాల విచారణ వేగవంతం అవుతుందని అన్నారు. అలాగే, మాబ్ లించింగ్ ను మొదటి సారి నేర చట్టాల పరిధిలోకి తెచ్చినట్లు వివరించారు. ఆంధ్ర ప్రదేశ్ మాజీ IGP, E దామోదర్ మాట్లాడుతూ దేశ ప్రజల అకాంక్షలను ప్రతిఫలించేలా చేసిన ప్రయత్నమే నూతన నేర చట్టాలని పేర్కొన్నారు. కేసుల పరిష్కారానికి సమయ పరిమితిని కూడా ఈ కొత్త చట్టంలో విధించారనీ పేర్కొన్నారు

పిఎన్.

యుపి-అమిత్ షా ర్యాలీ

ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే 400 సీట్లు సాధిస్తుందని కేంద్ర హోంమంత్రి, బీజేపీ సీనియర్ నేత అమిత్ షా అన్నారు. నరేంద్ర మోదీ మరోసారి ప్రధానమంత్రిగా ఎన్నికవుతారని ధీమా వ్యక్తం చేశారు. జూన్ 4న వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ ఓటమికి ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బాధ్యత వహించాల్సి ఉంటుందని, అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ఖుషీనగర్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో అమిత్ షా మాట్లాడారు. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ – మౌ లో మాట్లాడుతూ.. 2014కి ముందు భారత్‌కు, 2024 నాటి భారత్‌కు చాలా తేడా ఉందని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మద్దతుగా ప్రచారం చేసేందుకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా వారణాసి చేరుకుని కాలభైరవ దేవాలయంలో ప్రార్థనలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ బిజెపి అధికారంలో ఉన్నంతవరకు మతం ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేసేది లేదని అన్నారు. ఈరోజు సమాజ్ వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ – ఘాజీపూర్ చందౌలీ లో బహిరంగ సభలనుద్దేశించి ప్రసంగిస్తారు.

ఎస్.ఎస్.డి

Pandit Nehru:

ఈరోజు దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని దేశవ్యాప్తంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. న్యూఢిల్లీలోని శాంతివనంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ సీనియర్ నాయకులు సోనియాగాంధీ , పండిట్ నెహ్రూకు పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో జవహర్ లాల్ నెహ్రూచిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. . హైదరాబాద్ గాంధీ భవన్

లో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండిట్ నెహ్రూకు నివాళులర్పించారు. ఇందిరా భవన్ లో నెహ్రు వర్ధంతి సమావేశం నిర్వహించారు

ఎస్.డి.పి

సీతారామన్

నరేంద్రమోది ప్రభుత్వం గత పదేళ్లలో కేంద్ర బడ్జెట్ రూపురేఖలు మార్చివేసిందని ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పారదర్శకత, సమర్ధత, పరిపాలనా సామర్థ్యం లక్ష్యంతో ప్రభుత్వం జమా ఖర్చులు లెక్కల నుంచి వ్యూహాత్మక, సమానత్వ పంపిణీ వరకు బాధ్యత నిర్వర్తించిందని అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో ఆమె ఒక సందేశం ఇస్తూ... గత కాంగ్రెస్ నాయకత్వంలోని యు.పి.ఏ ప్రభుత్వంతో పోలిస్తే, ఎంతో మెరుగ్గా పని చేసిందని తెలిపారు.

ఎన్.ఎస్.డి.

IMD- మాన్సూన్

ఈ సంవత్సరం జూన్ నుండి సెప్టెంబర్ వరకు రుతుపవనాల సీజన్‌లో దేశం మొత్తం సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. మధ్య భారతదేశం, దక్షిణ ద్వీపకల్పంలో సాధారణం కంటే వర్షపాతం ఎక్కువగా ఉంటుందని, వాయువ్య భారతదేశంలో సాధారణంగానూ ఈశాన్య భారతదేశంలో సాధారణం

కంటే తక్కువగానూ ఉంటుందని ఆశాఖ పేర్కొంది.  వచ్చే ఐదు రోజుల్లో కేరళలో రుతుపవనాల ప్రారంభానికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని వాతావరణ శాఖ డైరక్టర్ డాక్టర్ మహపాత్ర తెలిపారు

ఎస్.ఎమ్.డి

MLC Voting:

తెలంగాణ రాష్ట్రంలో నల్గొండ-వరంగల్-ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. సాయంత్రం  4 గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. ఈ ఉప ఎన్నికలో   52 మంది అభ్యర్థులు పోటీ చేసారు. ఈ  ఎన్నిక కోసం మొత్తం 12 జిల్లాల్లో 605 పోలింగ్  కేంద్రాలను  ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలలో మొత్తం 4లక్షల 63వేలా 839 మంది ఓటు వేసేందుకు అర్హత కలిగి ఉన్నారు.  కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేస్తున్న తీన్మార్  మల్లన్న యాదాద్రి భువనగిరి  జిల్లా ఆలేరు నియోజకవర్గం, తుర్కపల్లి మండల కేంద్రంలో ఓటుహక్కు వినియోగించుకోగా, BRS అభ్యర్థి రాకేశ్  రెడ్డి హన్మకొండ నగరంలోని వడ్డేపల్లి  పింగళి కళాశాలలో,  మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి సూర్యాపేటలోని  జూనియర్ కళాశాలలో తమ ఓటు  హక్కు వినియోగించుకున్నారు.

**UP-AMIT SHAH RALLY**

Union Home Minister and senior BJP leader Amit Shah said that the NDA will achieve 400 plus seats on June 4 and Narendra Modi will secure his position once again as the Prime Minister, while Rahul Gandhi will hold a press conference blaming the EVMs for the defeat of the I.N.D.I.A. block. He said that following the June 4 results, responsibility for the Congress' defeat will likely be placed on its national president, Mallikarjun Kharge, leading to his resignation.  Mr. Shah said this while addressing a public meeting in Kushinagar, Uttar Pradesh in favor of party candidate.

While addressing a public meeting in Mau, UP CM and senior BJP leader Yogi Adityanath said that people have seen a hanging India under the leadership of Prime Minister Narendra Modi. He added that there is a huge difference between India before 2014 and India of 2024.

BJP national president J. P. Nadda reached Varanasi for PM Narendra Modi's election campaign today and offered prayers at the Kaal Bhairav temple. Mr. Nadda said that reservation based on religion will not be allowed to be implemented till Prime Minister Narendra Modi and BJP are in power.

Later in the day, Mr. Shah will also address public meetings in Balia and Varanasi today. On the other hand, Samajwadi Party Chief Akhilesh Yadav will address a political gathering in Ghazipur and Chandauli today.

**PM-INTERVIEW**

Prime Minister and senior BJP leader Narendra Modi said that under the Atmanirbhar Bharat vision, the aim is to promote indigenous talent and increase employability. In an interview to a news agency, Mr. Modi said, over 38 lakh crore rupees have been transferred to people through the Direct Benefit Transfer. Highlighting on the investigations by state machineries, He said that aim of the government is based on 'zero tolerance' and ensure evidence based action and not on perception. The Prime Minister emphasized that 'nation first' is at the centre of government's every decision.

**NIRMALA-BUDGET**

Finance Minister Nirmala Sitharaman said that the last decade has witnessed a substantial improvement in the sanctity and credibility of the Union Budget, leaving past constraints and archaic practices behind. In a social media post today, the Finance Minister said, our budgets are characterized by fiscal prudence, transparency, and inclusiveness, ensuring investments in social development and infrastructure. She said, now the entire budgetary exercise, including the legislative process, is completed well before the start of the financial year which has improved administrative efficiency.

**IMD- MONSOON**

India Meteorological Department, IMD, has forescast above normal rainfall over the country as a whole during the monsoon season from June to September this year. Releasing the second Stage of Long Range Forecast of Southwest Monsoon, Director General, IMD Dr Mrutyunjay Mohapatra said that quantitatively, the southwest monsoon seasonal rainfall over the country as a whole is likely to be 106 per cent of the

long period average (LPA) with a model error of four per cent. He added that the southwest monsoon rainfall is most likely to be above normal over Central India and South Peninsular India, normal over Northwest India and below normal over Northeast India. In the month of June, normal rainfall is expected over the country as a whole. In its first stage forecast for Sourthwest monsson, the IMD had predicated above normal rainfall over the country and the second stage forecast there is no change. Dr Mohapatra furhter informed that conditions are favourable for onset of monsoon over Kerala in next five days.

**EVE BIHAR CAMPAIGNING**

In Bihar, several senior leaders and star campaigners of NDA and Grand Alliance campaigned today for their respective candidate for the seventh and final phase of Lok Sabha election in eight constituencies.

Former Congress President Rahul Gandhi held three election rallies in Patna Sahib, Pataliputra and Arrah Lok Sabha constituencies. Addressing a public meeting in Paliganj in Pataliputra constituency Mr. Gandhi said I.N.D.I.A. block will empower women of poor families by Mahalakshmi Scheme and every women head of family will get monthly help of more than 8,000 rupees. RJD leader Tejashwi Prasad Yadav also held election rallies in Jehanabad, Paliganj Jagdishpur and Bihta in different parliamentary constituencies. On the other hand, JD(U) President and Chief Minister Nitish Kumar held a road show in Hilsa in Nalanda parliamentary constituency. Addressing a public meeting in Hilsa Mr. Kumar claimed that his government will achieve the target to provide 10 lakh government jobs by next year. Senior BJP leader and Chief Minister of Madhya Pradesh Dr. Mohan Yadav and Bihar Deputy Chief Minister Samrat Choudhary also held public meetings in Pataliputra and Patna Sahib parliamentary constituencies. Addressing the gathering in Maner in Patna Mr. Yadav said that it is very ridiculous that Congress is now talking about poverty elimination after ruling the country for more than fifty five years.